Sakshi

[www.website.com] P.N. Hyderabad 15-Nov-18

# ఆ టేస్టే వేరు..



- వెస్ట్రన్ ఇటాలియన్ రెస్టారెంట్‌లో కుక్‌ఫెస్ట్
- సందడిచేసిన సీనియర్ సిటిజన్స్

**సాక్షి సిటీబ్యూరో:** బామ్మలకి, తాతయ్యలకి తెలియని రుచులుంటాయా? ఏ వంటైనా బామ్మలు, నానమ్మలు చేసినంత బాగా ఎవరూ చెయ్యరు అని ఇంట్లో పిల్లలు అంటుంటారు.. అలాంటి బామ్మలకు విదేశీ వంటలు నేర్పించి, వారికి తినిపించేందుకు ఒక వేదిక ఏర్పాటు చేశారు ఉన్‌ముక్త్ ఫెస్టివల్, ది వెస్టిన్ హోటల్ నిర్వాహకులు. కుక్‌ఫెస్ట్ పేరుతో మైండ్‌స్పేస్‌లోని వెస్టన్ ఇటాలియన్ రెస్టారెంట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 21 మంది సీనియర్ సిటిజన్లు, ఐదుగురు ప్రొఫెషనల్ షెఫ్‌లు కలిసి ఇటాలియన్ వంటలు వండారు.

ఒక గంట సమయంలో వంటలు పూర్తి చేసి అందరూ కలిసి భోంచేశారు. ఈ కార్యక్రమం అక్కడికి వచ్చిన సీనియర్ సిటీజన్లలో ఎంతో ఉత్సాహాన్ని నింపిది. పద్మ దువ్వూరి, కల్పన ధన్నారపు, వేద రాంచంద్రా రెడ్డి, గౌరీ రామకృష్ణ, గీతా సుధాకర్ రావ్, విజయలక్ష్మి, నందిని రాజు, అంబాని మంజుల, నిర్మలా మాధవ రావ్, రాణా సంజీవ రెడ్డి, శాంత ప్రసాద్, పమేలా కామత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వెస్టిన్ జీఎం రోహిత్ ధార్ తదితరులు పాల్గొన్నారు.